BHARATH SAMACHAR DIGITAL

24, జనవరి 2026, శనివారం

భారత్ సమాచార్

పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు ధరఖాస్తుల ఆహ్వానం



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: గ్రూప్ 1, 2, 3, 4, ఆర్ఆర్బీ, ఎస్సై, కానిస్టేబుల్, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.నగేష్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి సింధు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసి 3లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో tsstudycercle.co.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పిబ్రవరి 8న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా, మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15, ఎస్టీలకు 10శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు. ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు. 100మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

© 2026 Bharath Samachar